# ఎఫెసీయులకు

# పరిచయము

ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక "బైబిలు అంతటిలో ప్రభావవంతమైన పుస్తకము"[1] అని పిలువబడినది. రోమా పత్రిక వంటి ఇతర బైబిలు పుస్తకముల విద్యార్థులు దీనిని అంగీకరించకపోవచ్చు. కాని సత్యము ఏమిటంటే, ఎఫెసీ పత్రిక దేవుని నిత్య సంకల్పమును చర్చించుటలో యెంత మాత్రము తీసిపోదు కనుక ఆ మెప్పుకు తగినదే.

## రచయిత

### అంతర్గత రుజువులు

"క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలు" (1:1) మరియు "క్రీస్తు యేసు యొక్క ఖైదీనైన పౌలను ..." (3:1) అని దీని రచయిత తనను తాను పరిచయము చేసుకొనెను. వందన వచనములు మరియు పత్రికలోని ప్రధాన భాగములో అతని పేరును పేర్కొనుట పౌలు పత్రికలలోని విశిష్టతయై యున్నది.[2] ఎఫెసీ పత్రికలోని అనేక ప్రతిపాదనలు ఉత్తమ పురుషలో ఉన్నాయి, అవి రచయిత యొక్క *స్వంత-రూప* చిత్రాన్ని చదువరులకు అందిస్తున్నాయి.

> తన చదువరుల విశ్వాసమును మరియు ఇతర క్రైస్తవుల యెడల వారు చూపు ప్రేమను అతను వ్యక్తిగతముగా విని యున్నాడు [1:15]; అతను వ్యక్తిగతముగా వారి నిమిత్తము దేవునికి కృతజ్ఞతలు తెలియజేసెను [1:16]; తనను "క్రీస్తు యేసు యొక్క ఖైదీ" అని చెప్పుకొన్నాడు [3:1; 4:1]; తనకు బయలుపరచబడిన ఒక మర్మము వారికి తెలియజేయవలెనని వ్రాస్తున్నాడని చెప్పెను [3:3-6]; దేవుని చేత ఏర్పరచుకొన్న విధానమును ప్రస్తావించెను (3:7); తన ప్రస్తుత శ్రమలనుబట్టి వారు అధైర్యపడవద్దని ఉత్తేజపరచెను [3:13]; వారి కొరకు ప్రార్థన చేయు సాత్విక దృక్పథమును కలిగి ఉండెను [3:14-19]; అన్యులుగా వారి గత జీవితము యొక్క అజ్ఞానము, కామవికార క్రియలు విసర్జించుట మరియు ప్రస్తుత కాలమునకు తగినటువంటి ఒక నూతన మార్గమును అనుసరించమని బోధించెను [4:17-19]; ఆ "మర్మము" గూర్చి తన భావమును అందించెను [5:32]; మాటలాడుటకు ధైర్యమును ఆశించి ఖైదీగా ఉన్న క్రీస్తు రాయబారియైన తనకొరకు ప్రార్థనలు కోరెను [6:19]; మరియు చివరకు తన వ్యక్తిగత వందనములతో పత్రికను ముగించెను [6:21, 22]. రచయిత మరియు చదువరులకు మధ్య ఉన్న సంబంధమును ఇన్ని ఖచ్చితమైన రుజువుల ద్వార పౌలు యొక్క వ్యక్తిత్వమును తెలుసుకోవచ్చు. వాస్తవంగా తన ఇతర పత్రికలనుబట్టి అది నిజమే అనిపిస్తుంది.[3]

కృతజ్ఞత వచనములతో ప్రారంభించి, బోధతో కొనసాగించి, వాస్తవ జీవితానికి అన్వయించు కొనునట్లు, వ్యక్తిగత విషయాలు మరియు ప్రోత్సాహకరమైన మాటలతో ముగించడము పౌలు ఇతర పత్రికల మాదిరిగా ఎఫెసీ పత్రిక కూడా అనుసరిస్తుంది. అందు వాడబడిన భాష కూడా పౌలుదే. "దాదాపు ప్రతి వచనము పౌలు వేరే చోట వాడిన క్రియా

వాచకములు కలిగి ఉన్నవి."[4] ఉదాహరణకు ఎఫెసీ పత్రికలో ఉన్న 155 వచనములలో 78 ఏదో ఒక రీతిగా కొలొస్సయులకు పత్రికలో ఉన్నవే.[5] ఎక్కువ మంది పండితులు కొలొస్సయుల పత్రిక నిజముగా పౌలుదే అని అంగీకరించుదురు మరియు ఈ రెండు పత్రికలకు ఉన్న సారూప్యము, ఈ రెండు పౌలుచే వ్రాయబడినవే అనుటకు ఆధారము నిచ్చుచున్నవి.

**వెలుపటి రుజువులు**

"తర్వగా మరియు నిరంతరం వాడుకలో ఉన్నదనుటకు బలమైన రుజువులుగల పౌలు రాసిన పత్రికలలో ఎఫెసీ పత్రికకు ఉన్నంత మరే పత్రికకు లేదని"[6] చార్లెస్ స్మిత్ లూయిస్ వ్రాసెను. రెండవ శతాబ్ద మధ్య కాలములో ఇది సాంప్రదాయ క్రైస్తవులు మరియు విభిన్న బోధకుల మధ్యలో విరివిగా పంపిణి చేయబడినట్టుంది.

> ఇది Marcion యొక్క (క్రీ.శ.140) అతి పురాతన బైబిలు పుస్తకముల క్రమములో చేర్చబడింది, "లవొదికయులకు" అను పేరుతో ప్రచూరించబడింది. ఆ కాలమువరకు మర్కియోన్ యొక్క నమ్మికనుబట్టి పౌలే వ్రాసాడనే విషయముతో ఎవరు విబేధించ లేదు. Muratorian క్రమము (క్రీ.శ.180) దానిని పౌలు యొక్క పత్రికల క్రింద ఉంచెను. Latin మరియు Syriacలో నున్న రుజువులను బట్టి ఇది పౌలు యొక్క పత్రికలలో ఒకటి అని చెప్పవచ్చు. దానితో పాటు ఎఫెసీ పత్రిక రోమీయుడైన క్లెమెంట్, ఇగ్నేషియస్, పాలీకార్ప్, హీర్మాస్, దిదకే అను రచనలలో ఎఫెసీ పత్రికలోని భాషా జ్ఞాపకాలు ఉన్నాయి.[7]

**ఆక్షేపణలు**

19వ శతాబ్దపు ఉన్నత విమర్శ అను విధానము వచ్చునంతవరకు పౌలే ఎఫెసీ పత్రికను వ్రాసాడని నమ్మిరి.[8] ఈ ఆక్షేపణలను ఆరుగా క్రోడీకరించవచ్చు.[9]

(1) "ఎఫెసీ పత్రికలో 42 విభిన్నమైన పదాలు ఉన్నవి, అవి పౌలు వ్రాయలేదని నిరూపించుచున్నవి." అయితే పౌలుచే వ్రాయబడిన ఇతర పత్రికలకు ఇవి భిన్నముగా ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా దేవుడు ఉన్నాడు అనుటకు రుజువులు మరియు సంఘమును గూర్చి రెండు పత్రికలు వ్రాసినట్లయితే అతను విభిన్నమైన పదజాలమును వాడును. పౌలు పత్రికలు వ్రాయడానికి వేరు వేరు ఉద్దేశములు ఉన్నందున, తన సందేశములో విభిన్నమైన పదజాలములను వాడుట గ్రహించవచ్చును.

(2) " 'మర్మము,' 'గృహనిర్వాహకత్వము,' మరియు 'ఉపకరణములు,' అను పదములు ఈ పత్రికలో క్రొత్త భావముతో వాడబడినవి." ఇది సందేహ పూరితమైన అభియోగము; ఒకవేళ ఇది నిజమైనను, పౌలు ఒక పదమును ఒకే భావముతో వాడుటకు బద్ధుడై లేడు.

(3) "3:5లో నున్న 'దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును' (2:20; 4:11లను చూడుము) అనునది ఈ రచయిత అపొస్తలులను గౌరవించిన రెండవ తరానికి చెందిన క్రైస్తవుడు" అని సూచిస్తుంది. గ్రహించవలసినది ఏమి అంటే ఎఫెసీయులతో పాటు పౌలు తనను కూడ "పరిశుద్ధులతో," "పరిశుద్ధపరచబడిన వారితో" (3:8) చేర్చుకొన్నాడు.

(4) “ఎఫెసీ పత్రిక చివర వ్యక్తిగతమైన వందన వచనములు లేవు.” ఇది కేవలము ఆ పత్రిక అనేక సంఘములకు కూడ పంపవలసి ఉన్నదన్న విషయమును సూచిస్తున్నది.

(5) “ఒక స్థానిక సంఘము లేదా సంఘములను ఉద్దేశించినది కాకుండా ‘సంఘము’ (‘*the* church’) కొరకు వ్రాయబడినది (5:23-32 చూడుము).” ఇది ఒకవేళ పౌలు విషయములో వింతగా అనిపించవచ్చు కాని అది ఈ పత్రిక గమ్యస్థానమునుబట్టి సరియైనదే.

(6) “పౌలువి కాని పత్రికలతో కొంత సారూప్యము ఉన్నది.” ఈ ఆక్షేపణ పౌలు ఎఫెసీ పత్రిక వ్రాయలేదు అని అనడానికి సరిపోదు. ఎందుకంటె, వేరు వేరు రచయితలు ఒకే అంశము గూర్చి వ్రాసేటప్పుడు ఒకే పదజాలమును వాడవలసి వచ్చును.

సారాంశముగా, పౌలు కొన్ని సందర్భములలో తను చెప్పినదానిని ఎవరైనా వ్రాసి ఉండవచ్చు.[10] కాని పౌలు దీనికి గ్రంథకర్త కాదు ఎవరో వ్రాసారు అని అనుటకు విశ్వసనీయమైన రుజువులు లేవు. క్రైస్తవ్యము స్థాపించబడిన అనేక సంవత్సరాలలో మారు పేరుతో పత్రికలు వ్రాయబడినవి కాని ఎఫెసీ పత్రిక తనకు తాను ఇచ్చుచున్న సాక్ష్యమును బట్టి పౌలే దీని గ్రంథకర్త అని అంగీకరించవచ్చు.[11]

## వ్రాసిన స్థలము మరియు తేది

పండితులు సాధారణముగా పౌలు రెండు సార్లు రోములో ఖైదీగా ఉన్నాడని అంగీకరిస్తారు. అపొస్తలుల కార్యములు క్రీ.శ. 62 వద్ద ముగిసిన సమయమునకు పౌలు రోములో రెండు సంవత్సరములు ఖైదీ చేయబడిన (అపొస్తలుల కార్యములు 28:16-31) గృహ నిర్బంధము చేయబడ్డాడని సూచిస్తున్నది. అపొస్తలుల కార్యగ్రంథం ద్వారా మనకు తెలిసిన విషయము ఏమంటే, అక్కడ నుండి పత్రికలను వ్రాయుటకు, సువార్త పరిచర్యకు సంబంధించి కార్యములను నిర్వహించుటకు పౌలు కొంత స్వాతంత్ర్యం కలిగియున్నాడు.

మొదటి రోమా చెరలో, పౌలు “చెర పత్రికలు” లేదా “ఖైదీ పత్రికలు” – ఎఫెసీ, ఫిలిప్పీ, కొలొస్స మరియు ఫిలేమోను పత్రికలు వ్రాసెను. డోనాల్డ్ గత్రీ, పౌలు ఎఫెసులో బంధింపబడ్డాడు అను విషయమునకు ఇరువైపు వాదనలను పరిశీలించి, పౌలు ఎఫెసులో ఖైదు చేయబడి అక్కడి నుండే దీనిని వ్రాసెననుటకు పూర్తి రుజువులు లేవు అని నిర్ధారించెను.[12] కనుక, పౌలే ఈ “చెర పత్రికలను” మొదటి రోమా చెరలో వ్రాసెనని అంగీకరించెను.[13]

కొలొస్సయ సంఘములో తప్పుడు బోధ ప్రబలినప్పుడు, ఎపఫ్రా రోముకు ప్రయాణమై పౌలు యొక్క సలహా తీసుకొనెను (కొలొస్సయులకు 1:7; 4:12, 13 చూడుము). అంతేకాకుండా, పౌలు పారిపోయిన దాసుడైన ఒనేసిమును కలుసుకొనెను. తరువాత అతన్ని కొలొస్సలో నున్న తన యజమానుని యొద్దకు తిరిగి పంపివేసెను.[14] దాసుల-యజమానియైన ఫిలేమోను పౌలు ఎఫెసులో ఉన్న మూడు సంవత్సరముల కాలములో పౌలు ద్వార క్రైస్తవుడై ఉండవచ్చు (ఫిలేమోను పత్రిక 19).[15] పౌలు కొలొస్సలో ఉన్న తప్పుడు బోధను సరిదిద్దుటకు మరియు పారిపోయిన దాసుని తిరిగి పంపివేయుటకు పూనుకొనెను. ఒనేసిమును (ఫిలేమోనుకు 10-13) జతపరచి తుకికు (కొలొస్సయులకు 4:7) ద్వార కొలొస్సయులకు వ్రాసిన పత్రికను మరియు ఫిలేమోను పత్రికను పంపెను. తుకికు మరియు

ఒనేసిము పత్రికలు తీసుకొని ఆసియా గుండా వెళ్ళుచుండిరి గనుక కొలొస్సయులకు, ఫిలేమోనుకు పత్రికలను మరియు ఎఫెసీ పత్రికను కూడా పంపెను (ఎఫెసీయులకు 6:21, 22). ఈ పత్రిక ఎఫెసులో నున్న సహోదరులకు తెలిసిన దానికంటే దేవుని సంకల్పమును పూర్తిగా వివరించెను. దీని తేది కొలొస్సయులకు మరియు ఫిలేమోనుతో పాటుగా క్రీ.శ. 60-61, పౌలు యొక్క మొదటి చెర కాలములో వ్రాయబడినది.[16]

## గమ్యం

**ఎఫెసు పట్టణము**

మొదటి శతాబ్దములో ఎఫెసు గొప్ప ప్రఖ్యాతిగాంచిన పట్టణము. మొదట, అది Cayster నదీ ప్రాంతములో ఉండుట మరియు ఓడలు నిలువుటకు అనువుగా ఉండుట వలన దానికి *వ్యాపారపరముగా ప్రాధాన్యత* ఉన్నది. అది నది మరియు సముద్రపు వర్తకము ద్వార లభించిన మేలులు పొందెను. మరియు మూడు ప్రధాన రహదారుల కూడలి ఎఫెసులో ఉండుట వలన, యూఫ్రటేస్, ఆసియా, మరియు మేండర్ (Meander) లోయ ప్రాంతము నుండి వర్తకము లభించును.

రెండవది, రోము అందించిన స్వయం పరిపాలనా హక్కు ద్వారా *రాజకీయ ప్రాధాన్యతను* సంతరించుకొన్నది. రోమా సైనికులకు ఆశ్రయము కల్పించమని బలవంతము చేయబడలేదు, మరియు పాలించుటకు నాయకులను వారే ఎన్నుకొన్నారు. అదే సమయములో ఎఫెసు రోము యొక్క న్యాయ వ్యవస్థకు కేంద్రముగా ఉండి సంవత్సరములో అనేక మార్లు గవర్నర్ తీర్పు తీర్చును. Ionia జనులు తరలి వచ్చునట్లు ప్రతి మే నెలలో ఒలంపిక్స్ మాదిరిగా Panionian ఆటలు ఎఫెసులో నిర్వహించబడును.

మూడవదిగా, ఎఫెసుకు *మతపరమైన ప్రాధాన్యత* కూడా ఉన్నది. చాలా కాలము నుంచి అక్కడ ఉన్న డయానా లేదా అర్తెమిదేవి, మహాదేవి దేవాలయమే దాని యొక్క వైభవమునకు కారణం (అపొస్తలుల కార్యములు 19:35 చూడుము), ప్రాచీన ప్రపంచపు ఏడు వింతలలో ఇది ఒకటి. అది 425 అడుగుల పొడవు, 220 అడుగుల వెడల్పు, మరియు 60 అడుగుల ఎత్తు ఉండును. దానికి 127 చలువ రాతి స్తంభములు ఉన్నవి. అందులో 36 బంగారముతో తాపబడి, ఆభరణములతో అలంకరింపబడి, చమత్కారముగా చెక్కబడినవి, దేవాలయములో గొప్ప బలి పీఠము దాని వెనుక వెలగల తెరలు ఉండును. ఆ తెరలకు ఆవల అర్తెమిదేవి ప్రతిమ ఉండును. ఆ ప్రతిమ యొక్క ఆవిర్భావము ఎవరికీ తెలియదు. కొందరైతే అది ఆకాశమునుండిపడెను అని అందురు. ఆ ప్రతిమ సైప్రస్, దేవదారు చెక్కలతో ఎబొన్ లేదా రాతితో చేయబడినది. విలియం బార్క్లే ఈ దిగువన ఉన్న వర్ణన ఇచ్చెను:

> ... అది నల్లని అసహ్యమును పుట్టించు ప్రతిమ. సాఫల్యమును సూచించు నట్లు దానికి అనేక స్తన్యములు ఉన్నవి మరియు ఒక చేతిలో దుడ్డుకర్ర, మరియొక చేతిలో త్రిశూలము ఉండును. అది విభిన్నమైన, ప్రేమను పుట్టించని, పరిపూర్ణముగ చేయబడని ఒక ప్రతిమ; మరియు దాని అడుగు భాగములో కొన్ని చిహ్నములు ఉన్నవి, వాటి అర్థము ఏ మానవునికీ తెలియదు.[17]

డయానా దేవాలయపు ఆరాధన అల్లరితో కూడినది మరియు మనో భావములను

ఊగిసలాటకు గురిచేయును. దానితో పాటు వర్ణించరాని అసహ్యమును పుట్టించు అతి నీచమైన క్రియలు జరిగించుదురు. మనష్యులు విలువైన వాటిని భద్రము చేసుకొనుటకు ఒక బ్యాంకులా కూడా ఈ దేవాలయము పనిచేయును. ఎఫెసును అపవిత్రముగాను చెడ్డదిగాను చేయునట్లు దోషులకు దేవాలయముగా కూడా ఉండును. ఏది ఏమైనప్పటికీ పౌలు ఈ పట్టణములోనే ఎక్కువ సమయమును గడిపి సువార్తను ప్రకటించెను.[18]

## ఎఫెసులో నున్న సంఘము

అపొస్తలుల కార్యములు 13–20ను బట్టి పౌలు సిరియాలో ఉన్న అంతియొకయ నుంచి మూడు సువార్త ప్రకటన ప్రయాణములను చేసెను. ఈ ప్రయాణములను క్రీ.శ. 45 నుండి క్రీ.శ. 58 వరకు జరిగినట్లు ఫ్రాంక్ జే గుడ్విన్[19] మరియు డోనాల్డ్ గత్రీ తెలియజేసారు.[20] ఎఫెసులో పౌలు యొక్క పనికి సంబంధించిన వృత్తాంతము అపొస్తలుల కార్యములు 18–20లో ఉన్న దానిని బట్టి పౌలు తన రెండవ ప్రయాణములో ఎఫెసుకు వచ్చెను. అప్పుడు కొంతకాలమే ఉండెను, కాని వెళ్ళిన తరువాత మరల తిరిగి వత్తునని వాగ్దానము చేసెను (అపొస్తలుల కార్యములు 18:19–21).

క్రీ.శ. 50 మధ్యలో తన మూడవ ప్రయాణములో తిరిగి వచ్చెను. అక్కడ అపొల్లో పరిచర్య ద్వార శిష్యులుగా చేయబడిన వారిని కనుగొనెను. అపొల్లో ఎఫెసులో పరిచర్య చేసి అకులయు మరియు ప్రిస్కిల్లల ద్వార వాక్యము మరి విశేషముగా బోధింపబడు వరకు కేవలము యోహాను బాప్తిస్మమును అనుసరించుచుండెను (అపొస్తలుల కార్యములు 18:24–26).

పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము ఇచ్చుచు బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తు యొక్క పరిచర్యకు ముందు వాక్యమును ప్రకటించెను. “మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము” యూదయ అరణ్యము అంతటా ప్రకటించుచుండెను (మార్కు 1:4). ఈ బాప్తిస్మము రాబోవు క్రీస్తు నిమిత్తము ప్రజలను సిద్ధపరచునది (యోహాను 1:19–51 చూడుము). కాని, క్రీస్తు యొక్క మరణము పునరుత్థానము తరువాత, సంఘము అపొస్తలుల కార్యములు 2లో స్థాపించబడిన తరువాత యోహాను బాప్తిస్మము ఆచరణలో లేదు. అపొల్లో ఎఫెసులో కేవలము యోహాను బాప్తిస్మము ప్రకటించుచుండెను గనుక, అపొస్తలుల కార్యములు 19లో శిష్యులైనవారు ప్రామాణికము కాని బాప్తిస్మమును పొందిరి.

క్రీస్తుతో వారికి ఉన్న సంబంధమును స్పష్టపరుచుటకు పౌలు ఎఫెసులో ఉన్న విశ్వాసులను “మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా?” అని అడిగెను (అపొస్తలుల కార్యములు 19:2). “వారు పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని” చెప్పినప్పుడు (అపొస్తలుల కార్యములు 19:2), వారు సరియైన బాప్తిస్మము పొందలేదని పౌలుకు అప్పుడే అర్థమైనది. యేసు ద్వార ఆజ్ఞాపింపబడి, పెంతెకొస్తు తరువాత ఆచరణలోకి వచ్చిన బాప్తిస్మము, “యేసు క్రీస్తు నామములో,” పాపక్షమాపణ” మరియు “పరిశుద్ధాత్మ అను వరము” వాగ్దానము చేయబడినది (అపొస్తలుల కార్యములు 2:38). గనుక, పౌలు వారిని “ప్రభువైన యేసు నామములో బాప్తిస్మము” పొందమని ఆజ్ఞాపించెను (అపొస్తలుల కార్యములు 19:5). ఒకరు ఇదివరకు సరియైన కారణము కొరకు కాక వేరొక విధముగా బాప్తిస్మము పొందినవారు తప్పిదమును గ్రహించి మరల రెండవ సారి

నీటిలో ముంచబడుటకు ఇది మాదిరి చూపిస్తున్నది. ఈ విధముగా ఎఫెసులో సంఘము నాటబడినది.

"ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించు" లాగున (అపొస్తలుల కార్యములు 19:20), పౌలు తన పరిచర్యను యూదులు మరియు గ్రీకు దేశస్తుల మధ్య మూడు సంవత్సరముల వరకు జరిగించెను (అపొస్తలుల కార్యములు 19:8-10; 20:31). దేవతయైన అర్తెమిదేవి విషయములో జరిగిన గొడవ తరువాత పౌలు ఎఫెసు వదలి మాసిదోనియా వెళ్ళెను (అపొస్తలుల కార్యములు 20:1); కాని సంఘము మాత్రము ఆ మూడు సంవత్సరములలో స్థిరముగా నాటబడినది. యెరూషలేము మార్గములో పౌలు ఎఫెసులోని సంఘపు పెద్దలను మిలేతు వద్ద కలుసుకొని అపొస్తలుల కార్యములు 20:17-38లో వ్రాయబడినట్లు ఒక ఉద్వేగభరితమైన వీడ్కోలు ప్రసంగము చేసెను.

**"ఎఫెసులో" (1:1)**

ఈ పత్రిక ఎఫెసుకు పంపబడినదా? మూడు తప్ప అన్ని ప్రాచీన ప్రతులు "ఎఫెసులోనున్న" అను భావమును కలిగిన ప్రారంభ వచనము ఉన్నది (1:1). మరియు, అన్ని ప్రాచీన గ్రంథములు తమ తర్జుమాలో దీనిని ఉంచెను. మురతోరియన్ క్రమము (Muratorian Canon) ఐరేనెస్, టెర్టుల్లియన్, ఆలెక్షాండ్రియా వాడైన క్లేమెంటు, మరియు ఒరిగెన్ "ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక"[21] అని దీనిని గూర్చి వ్రాసెను. "ఎఫెసులోనున్న" అను పదము ఆదిమ ప్రతిలో ఉన్నదో లేదో కాని అనేకమైన ఆదిమ రచయితలు ఇది ఎఫెసీయులకు వ్రాసినదిగా గుర్తించిరి.[22] దీనిని బట్టి ఇది ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అని నమ్మవచ్చు కాని ఆలోచన చేయవలసినవి అనేక విషయములు కలవు.

ఇది ఆసియా సంస్థానములో ఉన్న సంఘముల మధ్య ప్రచురము చేయవలసిన పత్రిక? "ఎఫెసులోనున్న" అను పదము లేని మూడు ప్రాచీన ప్రతులు - Sinaiticus, Vaticanus, మరియు P46.[23] మొదటి రెండు ప్రచురణలో నున్న ప్రాచీన ప్రతులు ఉన్నతమైనవి, మూడవది చిన్న అక్షరములతో వ్రాసిన మంచి ప్రాచీన ప్రతి. కొందరు వ్యాఖ్యాతలు 1:15ను చూపిస్తూ, ఆ సంఘస్తులు క్రైస్తవులైయున్నది ఎవరి ద్వారానో పౌలు విన్నాడు అనుటకు రుజువు అందురు. పౌలు మూడు సంవత్సరములు ఎఫెసులో ఉన్న దాని బట్టి ఇది కొంత వింతగా తోచును. ఏదియేమైనా, పౌలు ఎఫెసు నుండి వెళ్లిపోయిన తరువాత వారి విశ్వాసపు అభివృద్ధిని మరియు ప్రేమను సూచిస్తూ ఉండవచ్చు. మరియు 3:2ను బట్టి ఎఫెసీయులు పౌలును తనకు ఉన్న మంచి పేరునుబట్టే ఎరిగి ఉన్నారనుటకు సాక్ష్యము చూపుతున్నది.అయితే వారు పౌలు నుండే పని గూర్చి విని ఉండవచ్చు. యింకా కొందరు, 3:2-4 యొక్క భావమును పౌలుకు దేవుడు బయల్పాటును ఇచ్చాడా లేదా అని తీర్పు తీర్చుటకు ఉపయోగింతురు. అయితే అది కేవలము ఈ పత్రికను సూచిస్తూ ఉండవచ్చు.

ఇది అనేక సంఘముల కొరకు వ్రాయబడినది అనుటకు ఒక రుజువు ఏమంటే, పౌలు తన అలవాటు ప్రకారము తనకు బాగా తెలిసిన సంఘమునకు వ్యక్తిగత వందన వచనములు చెప్పకపోవడమే మరియు పౌలు శుభ వచనములను ఇతర పత్రికల మాదిరిగా వ్యక్తిగతముగా కాకుండా అందరిని కలిపి 6:23, 24లో సాధారణముగా వ్రాసెను.

రుజువులు పరిశీలించిన తరువాత, అనేక ప్రాచీన ప్రతులను బట్టి మరియు ఆదిమ

క్రైస్తవుల నమ్మకమును బట్టి "ఎఫెసులోనున్న" అను పదము యెట్లు వివరింతుము? హెన్రీ క్లారెన్స్ తీసేన్,[24] డోనాల్డ్ గత్రీ[25] మరియు ఇతరులు ఈ దిగువనున్న సాధ్యతలను అందించిరి:

(1) "'ఫలాన చోట నున్న' (1:1) అనునది ఖాళీగా వదిలిన తరవాత, ఆసియా సంస్థానములో చలామణియగుటకు ఈ పత్రికను వ్రాసి ఆదిమ ప్రతి నుండి ఎత్తి వ్రాసుకొన్న సంఘము వారు తమ పేరును ఆ ఖాళీలో పూరించునట్లు ఉంచెను." ఈ సిద్ధాంతము ప్రకారము, దాదాపు మనకు లభించు అన్ని ప్రాచీన ప్రతులు ఎఫెసులో నున్న సంఘము యొక్క ప్రతి నుండి ఎత్తి వ్రాసినవే. ఇది ఎఫెసులో నున్న సంఘము ద్వార పంచబడినందున ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అని పేరు వచ్చి ఉండవచ్చు. "ఎఫెసులోనున్న" అనునది Sinaticus మరియు Vaticanusలో (ప్రాచీన ప్రతులను సూచించు) లేకపోవుట వలన, అది తరువాత ప్రతులలో చేర్చబడి ఉండవచ్చు.

(2) "పత్రిక లవొదికయకు పంపబడినది." ఈ సిద్ధాంతము కొలొస్సయులకు 4:16లో పౌలు లవొదికయను ప్రస్తావించడమే. ఆ పత్రిక గురించి మనకు అంతకు మించి ఏమి తెలియదు. Marcion ఎఫెసీ పత్రికను "లవొదికయులకు వ్రాసిన పత్రిక" అని సంబోధించెను.[26] అయితే "ఎఫెసీ" బదులు లవొదికయ అని ఏ చేవ్రాత ప్రతిలోను రుజువు లేదు.

(3) "ఈ పత్రిక అన్ని సంఘమలకు ఉద్దేశించబడినది." సాధారణంగా ప్రతి క్రొత్త నిబంధన పత్రికను గూర్చి ఆ విధముగా చెప్పవచ్చు, ఎందుకంటె అవి ఈ దినమున సంఘమునకు ఉపయోగపడేవి.

"ఎఫెసులో"నున్న అను పదము Sinaiticus మరియు Vaticanus ప్రతులలో లేకపోవుటను బట్టి, ఇతర ప్రాచీన ప్రతులలో "ఎఫెసులో" నున్న అను పదము వాటిలో చేర్చబడలేదనుటకు రుజువు కానేరదని మరియు ఈ పత్రికను లవొదికయకు ఉద్దేశించి వ్రాసిన పత్రికయే అని Marcion నమ్మకమైవుంది. గనుక మనము తీర్మానించేది ఏమిటంటే, ఈ పత్రిక ఎఫెసుకు పంపబడినదియై దాని సందేశము అన్ని కాలములలోనున్న సంఘమునకు వర్తిస్తుంది.

## ఉద్దేశము

క్రీస్తునందు మరియు సంఘమునందు ఉన్న దేవుని నిత్య సంకల్పమును తెలియజేయుటకు పౌలు ఈ పత్రిక వ్రాసెను. 1:9, 10 ఈ పత్రికలో ముఖ్య వచనములు. పరలోకమును భూమినీ ఒకటి చేయుట అను తన చిత్తానుసారమైన మర్మమును తన సంకల్పము చొప్పున దేవుడు బయలుపరచెను అని పౌలు చాటెను. పౌలు క్రీస్తు నందు ఉన్న ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను చూపించి (1:3–14), వీటి విషయమైన గొప్ప గ్రహింపు కొరకు ప్రార్థించెను (1:15–23). మరియు దేవుడు క్రీస్తు ద్వార చేసిన కార్యమును బట్టి యూదులు మరియు అన్యులు అనుభవించు నూతనమైన సంబంధమును కొనియాడెను (2:1–22). యూదులను అన్యులను ఒక్క శరీరముగా చేయు సువార్తను పొందుట యందును, ప్రకటించుట యందును అతిశయించెను (3:1–9). సంఘమే దేవుని యొక్క సంకల్పమును తెలియజేయు ఒక పనిముట్టు అని చెప్పెను (3:10–13) మరియు

సంఘము తన పనిని జరిగించునట్లు ప్రార్థించెను (3:14–21).

పత్రిక యొక్క రెండవ భాగములో – మొదటి భాగములో చెప్పబడిన దానికి నిజ జీవిత అన్వయములు సూచించెను – సద్బోధ యందు నిలిచి యుండుట మరియు ఐక్యత కలిగి ఉండుట ద్వార క్రీస్తునందు మరియు సంఘమునందు దేవుని సంకల్పమును నెరవేర్చవలెనని పౌలు తన చదువువరులను హెచ్చరించెను (4:1–6). క్రీస్తు సంఘమును సకల సత్కార్యములకు సిద్ధపరచెను (4:7–16) మరియు పాత జీవితమును విసర్జించి నూతన జీవితమును చేపట్టవలెనని నొక్కి చెప్పెను (4:17–5:21). భర్తలకు, భార్యలకు; తల్లి తండ్రులకు, పిల్లలకు; యజమానులకు, దాసుల కొరకైన సిద్ధాంతములను అన్వయింపజేసెను (5:22–6:9). తరువాత సాతానుని జయించుటకు క్రీస్తులోనున్న శక్తిని బట్టి దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనుట యొక్క అవసరతను చూపెను (6:10–20). చివరగా, తుకికు యొక్క పనిని వివరించెను (6:21, 22) మరియు తన దీవెన వచనములను ఇచ్చెను (6:23, 24).

కనుక, పౌలు తాను వ్రాసిన ఉద్దేశమును తెలియజేసెను: క్రీస్తు మరియు సంఘము ద్వార లోకములో దేవుని సంకల్పమును తెలియజేయుట మరియు ఎఫెసులోనున్న క్రైస్తవులను వారి జీవితములో దేవుని సంకల్పమును నెరవేర్చునట్లు ప్రోత్సహించుట.

## చర్చనీయాంశం

ఎఫెసీ పత్రిక యొక్క విద్యార్థులు దాని లేఖనాలను అధ్యయనము చేయుటకు ముందు అపొస్తలుడు చర్చించిన అనేక ప్రధాన విషయములను తెలుసుకొనుట ద్వార మేలు పొందవచ్చును.

*"పరలోక విషయములలో."* ఈ పదము ఎఫెసీ పత్రికలో 5 సార్లు కనబడును (1:3, 20; 2:6; 3:10; 6:12). ఇది "పరలోక సంబంధమైనవి" అను అర్థమిచ్చు *epouraniois* అను గ్రీకు పదము నుండి అక్షరార్థముగా తర్జుమా చేయబడినది.[27] ఆ "పరలోక సంబంధమైనవి" క్రీస్తులో లభించు ఆత్మీయ ఆశీర్వాదములు (1:3), క్రీస్తు సంఘమునకు శిరస్సుగా చేయబడి దేవుని కుడిపార్శ్వమునకు ఎత్తబడ్డాడు (1:20, 21), అక్కడ క్రీస్తునందు ఉన్నవారు క్రీస్తుతో కూడా కూర్చుండ బెట్టబడినారు (2:6), సంఘము దేవుని సంకల్పమును బయలుపరుచును (3:10), సంఘము తన శత్రువులను ఎదుర్కొనును (6:12). కనుక, సంఘము పునరుత్థానమునకు మరియు క్రీస్తు రెండవ రాకడకు మధ్య ఉనికి కలిగి ఉండును – అనగా, జరిగిన దానికి మరియు జరగబోయే దానికీ మధ్యలో ఉండునది. సంఘము లోకములో ఉన్నది లోకమును ఎదుర్కొనును కాని "పరలోక సంబంధమైన" ఆత్మీయ పరిధిలో చురుకుగా ఉండును. సంఘము లోకమునకు సువార్తను ప్రకటించి దానిని మార్చుటకు ప్రయాసపడినను, అది లోకమునకు అతీతంగా ఉంది. అది లోకసంబంధమైనది కాదు కాని లోకమును జయించునది.

*"క్రీస్తు."* క్రైస్తవులు క్రీస్తునందు జీవింతురు. "క్రీస్తునందు" లేదా దాని పర్యాయ పదములు దాదాపు 23 సార్లు ఎఫెసీ పత్రికలో కనబడును. క్రీస్తునందే విశ్వాసులు జీవిస్తూ ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును పొందుదురు. వీటిలో, దేవుని చేత ఎన్నుకొనబడుట, అంగీకరించుట, విమోచింపబడుట, క్షమింపబడుట, మరియు దేవునితో

ఏకమగుటయు చేర్చబడియున్నాయి. క్రీస్తునందు ఉండుట వలన, పరిశుద్ధాత్మ చేత ముద్రింపబడి దేవుని వారసులనుగా చేయును. క్రీస్తునందు ఉన్న వారు దేవునికి దగ్గరగా ఉన్న వారు, వారు పరలోక విషయములలో క్రీస్తుతో కూడా కూర్చుండువారు, వారు దేవుని నూతన సృష్టి, వారు ఇతర క్రైస్తవులతో సమాధానపరచబడినవారు, వారు దేవుని గృహము, వారు దేవుని ఎదుట ధైర్యముగలవారు మరియు వారు దేవుని చేత బలవంతులుగా చేయబడినవారు. మరియు క్రీస్తు సంఘమునకు శిరస్సు మరియు శరీరమునకు రక్షకుడుగా ఉన్నాడు. ఆయనే, సంఘమునకు, దేవుని గృహమునకు మూల రాయి మరియు దేవుని సంకల్పమునకు మూలమైయున్నారు. ఆయన సిలువ వేయబడెను, పునరుత్థానుడాయెను, మరియు సంఘమును తన పని కొరకు ఆయత్తపరుచుటకు మహిమపరచబడిన ప్రభువు. సంఘమను వధువునకు తానే వరుడు మరియు దేవుని మహిమపరుచుటకు ఆయనే మనకు మార్గము. క్రీస్తే మన ప్రేమకు యోగ్యుడని చూపించి పౌలు తన పత్రికను ముగించెను.

*"సంఘము."* సంఘము "ఆయన శరీరమని," క్రీస్తే శిరస్సని, "దేవుని సంపూర్ణత" అని (1:22, 23) ఎఫెసీ పత్రిక తెలియజేసెను. సంఘము "దేవుని గృహము," "దేవుని కుటుంబము" (2:19), పరిశుద్ధాత్మ "నివసించు" చోటని (2:20–22), మరియు క్రీస్తు యొక్క వధువు (5:23–33). (3:10, 21 కూడా చూడుము.) ఈ పదముల ప్రభావము గొప్పది. ఈ అధ్యయనము కొనసాగు క్రమములోనే అవి వివరింపబడతాయి.

*"రక్షణ."* పాపముల నుండి మానవుని రక్షణ క్రీస్తు రక్తము ద్వార మరియు పాపక్షమాపణ ద్వార విమోచనగా అనుగ్రహించబడినది (1:7). ఇంకా, దేవుని దయ, కృప, ప్రేమ చేత రక్షణ సాధ్యమైనది (2:1–7). అది విశ్వాసము ద్వార ఒక వ్యక్తికి దేవుడు అందించు వరము (2:8–10). రక్షణ క్రీస్తు మరణము ద్వార సాధించబడినది, మానవుల మధ్య మరియు దేవునికి మానవునికి మధ్య క్రీస్తే సమాధాన కారకుడు. యిరువురిని క్రీస్తు శరీరమునందు "ఒక్క నూతన పురుషునిగా" సంధి చేయడమే రక్షణయై యున్నది (2:15). మర్మమైయున్న ఆ రక్షణను యిప్పుడు బయలుపరచి మరియు సంఘము ద్వార ప్రకటింపబడుటకు దేవుడు సంఘమును బలపరస్తున్నాడు (3:1–21).

*"నడుచుకొనుట."* సంఘము – ఒకరికొకరితో, దేవునితో సమాధానపరచబడిన ఒక్క శరీరముగా, ఐక్యత కలిగి నడుచుకొనవలెనని పౌలు చూపించెను (4:1–16). సభ్యులు ఇక అవిశ్వాసుల మాదిరిగా నడుచుకొనరాదు (4:17–32), కాని "వెలుగు సంబంధులుగా" (5:7–14), జ్ఞానముతోను (5:15–6:20), ప్రేమతో నడుచుకొనవలెను (5:1–6), 4 నుండి 6 అధ్యాయములలో వివరించినదే పౌలు 1 నుండి 3 అధ్యాయములలో సంఘమును గూర్చిన బోధను అన్వయించుకొనుట క్రైస్తవ నడకయైయుంది. అది సాతాను యొక్క మాయోపాయముల వలన కమ్మివేయబడిన లోకమునకు దేవుని వెలుగును అందించుటలో సంఘము సరిగా మసలుకొనుటను గూర్చి చెప్పుతుంది.

## సంక్షిప్త వర్ణన

I. వందన వచనములు: విశ్వాసులుగా నున్న పరిశుద్ధులకు (1:1, 2)

II. మహిమగల సంఘము యొక్క ఉద్దేశము (1:3–3:21)

A. ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదములు మరియు సంఘము యొక్క ఉద్దేశము

(1:3-14)

B. చదువరులు సంఘము యొక్క ఉద్దేశమును లోతుగా గ్రహించుట కొరకైన పౌలు ప్రార్థన (1:15-23)

C. సంఘము యొక్క ఉద్దేశమునకు వెలుపల ఉన్న వారి వర్ణన (2:1-3)

D. రక్షణను గూర్చిన దేవుని నిత్య సంకల్పము (2:4-10)

E. క్రీస్తు రక్తము ద్వార సమాధాన పరచబడుట (2:11-13)

F. ఆయన శరీరమునందు సమాధాన పరచబడుట (2:14-22)

G. అన్యులకు పౌలు యొక్క వ్యక్తిగత పరిచర్య (3:1-7)

H. దేవుని జ్ఞానము బయలుపరచబడినది (3:8-13)

I. శక్తి, గ్రహింపు, సంపూర్ణతల కొరకు ప్రార్థన (3:14-21)

III. మహిమగల సంఘము యొక్క ఆచరణ (4:1-6:20)

A. ఐక్యతను కాపాడుకొనుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుడి (4:1-3)

B. ఏడు విధములైన ఐక్యతలను కలిగియుండుట (4:4-6)

C. సంఘమునకు క్రీస్తు యొక్క వరములను గ్రహించుట (4:7-16)

D. మనోనేత్రములు తెరువబడుటవలన నూతన పరచబడుట (4:17-32)

E. "క్రీస్తు మాదిరిని అనుసరించి ప్రేమతో నడుచుకొనుడి" (5:1-6)

F. "వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి" (5:7-14)

G. "జ్ఞానముతో నడుచుకొనుడి" (5:15-6:20)

IV. దీవెన వచనములు: సమాధానము మరియు ఆదరణ అను ఆశీర్వాదము (6:21-24)

## అన్వయము

### దేవుని మర్మములు

జగత్తు పునాది వేయబడక మునపే మానవుని సృజించాలన్న ఆలోచనను దేవుడు కలిగియున్నాడు. దేవుడు తన మితిలేని జ్ఞానములో మానవుడు తిరుగుబాటుచేసి ఏదెను తోటలో తన స్థానమును కోల్పోతాడన్న విషయమును ముందే ఎరిగియుండెను. కావున మానవుని తిరుగు బాటువలన కలిగిన దుష్ పరిణామములనుండి విమోచించుకొనుటకు దేవుడు ఒక ప్రణాళికను సిద్ధము చేశాడు.

మనిషి పాపములో పడిపోయిన విషయము మరియు దేవుని విమోచన ప్రణాళిక దూతల సమూహమునకు తెలియపరచలేదు. ఆ ప్రణాళిక బయల్పాటును చూచి అబ్బురపడుట మాత్రమే వారికి అనుగ్రహించబడినది.

కాలానుగుణముగా దేవుడు ఇశ్రాయేలుతో నిబంధన చేసెను, అయినను దేవుని కార్యముల గూడార్థము వారి కన్నులకు మరుగు చేయబడినది. క్రీస్తు కాలములో కూడా, అత్యంత మేధావులైన నాయకులకు కూడా దేవుడు ఇశ్రాయేలుతో ఏమి చేయాలనుకుంటున్నాడో తేటగా తెలుపలేదు.

ఒక దినమున యేసు శిష్యులు ఆయనను, "నీవు ఉపమాన రీతిగా ఎందుకు

మాటలాడుచున్నావు?" అని అడిగిరి. ఆయన వారితో ఇట్లనెను, "పరలోక రాజ్య మర్మములు ఎరుగుట మీకు అనుగ్రహింపబడియున్నది గాని వారికి అనుగ్రహింపబడలేదు" (మత్తయి 13:10, 11). "మర్మము"నకు వాడబడిన గ్రీకు పదము *mustērion*, ఇదివరకు మరుగు చేయబడి ఇప్పుడు బయలుపరచబడిన దానిని సూచిస్తున్నది. మర్మము అనునది, ఏదైనా రహస్యముగా ఉంచబడి ఇప్పుడు అది బాహాటముగా బహిర్గతమైన సత్యము.

మనము యిలా చదువుతున్నాము:

> సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు, అనాదినుండి రహస్యముగా ఉంచబడి యిప్పుడు ప్రత్యక్షపరచబడిన మర్మము, నిత్యదేవుని ఆజ్ఞప్రకారము ప్రవక్తల లేఖనములద్వార వారికి తెలుపబడియున్నది. ఈ మర్మమును అనుసరించియున్న నా సువార్త ప్రకారముగాను, యేసు క్రీస్తును గూర్చిన ప్రకటన ప్రకారముగాను, మిమ్మును స్థిరపరుచుటకు శక్తిమంతుడును, అద్వితీయ జ్ఞానవంతుడునైన దేవునికి, యేసుక్రీస్తుద్వారా, నిరంతరము మహిమ కలుగునుగాక. ఆమేన్ (రోమీయులకు 16:25–27).

ఇదివరకు మరుగు చేయబడి ఇప్పుడు బయలపరచబడిన ఈ మర్మములు, ఈ "పవిత్ర రహస్యములు" ఏమి?

(1) *ఇశ్రాయేలును గూర్చిన ఈ మర్మము.*

> సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు తెలిసికొన గోరుచున్నాను. అదేమనగా, అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠిన మనస్సు కొంతమట్టుకు కలిగెను (రోమీయులకు 11:25).

యూదులు మెస్సీయను తృణీకరిస్తారని ఎన్నడు ఊహించి ఉండరు. ఆయన రాక కొరకు ఎదురు చూసిరి. ప్రతి యూదురాలైన తల్లి తన కుమారుడే క్రీస్తవునట్లు ఆశపడును. చివరకు మెస్సీయను పంపినప్పుడు యూదులు తిరస్కరించుతారని దేవునికి తెలుసు. ఇది దేవుని పవిత్ర రహస్యములలో ఒకటి.

(2) *శరీరధారియైన దేవుని మర్మము.*

> వారు ప్రేమయందు అతుకబడి, సంపూర్ణ గ్రహింపు యొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్న వారై, తమ హృదయములలో ఆదరణ పొందవలెనని వారందరి కొరకు పోరాడుచున్నాను (కొలొస్సయులకు 2:2; ఎఫెసీయులకు 1:9 చూడుము).

యూదులు ఒక గొప్ప సైనిక అధికారి కొరకు, వారిని పొరుగు దేశముల నుండి విడిపించు ఒక రాజకీయ రక్షకుని కొరకు ఎదురు చూచుచున్నారు. వారు మెస్సీయను శరీరధారియైన దేవుడు అని వారు ఎన్నడు కలకని ఉండరు. జగత్పునాది వేయబడక మునుపు దేవుడు దీనినంతటిని ప్రణాళిక వేసుకొన్నాడు; కాని అది యేసు పునరుత్థానము వరకు మర్మముగా ఉంచబడినది. మెస్సీయ ఎవరో కాదు శరీరధారియైన దేవుడే అని ఇప్పుడు బాహాటముగా చెప్పవచ్చు.

(3) *మనలో నివసించు క్రీస్తు మర్మము.*

> మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము, నేను ఆ సంఘమునకు

> పరిచారకుడనైతిని అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను (కొలొస్సయులకు 1:26, 27).

మరియు యూదులు మెస్సీయను యెరూషలేములో భౌతికమైన దావీదు సింహాసనము మీద కూర్చుండునని ఎదురు చూచిరి కాని దేవుడు మెస్సీయను జనుల హృదయ సింహాసనము మీద వారిలో వసియించాలని ఎల్లప్పుడు కోరుకున్నాడు. ఈ సత్యమును ఏ ప్రవక్త ఎన్నడూ ముందుగా చూడలేదు. ఇదివరకు దేవుని హృదయములో ఉంచబడి ఇప్పుడు బయలుపరచబడిన దేవుని పవిత్ర రహస్యములలో ఇదియు ఒకటి.

(4) *అమరత్వము యొక్క మర్మము.*

> ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించు కొనవలసియున్నది (1 కొరింథీయులకు 15:51–53).

గ్రీకులు, శరీరము చెడ్డదని, మరణము బంధీ గృహమైన మానవుని శరీరము నుండి తన ఆత్మను విడిపించెడిదిగా నమ్మిరి. ఒక దినాన దేవుడు అక్షయమైనదియు, అమరత్వముగలదియు నైన ఒక శరీరమును దయచేయునని పౌలు వాదించి వారి ఆలోచనను సరిదిద్దెను. యేసు క్రీస్తు భౌతికమైన పునరుత్థానము వలన మానవుని అమర్త్యత్వపు రహస్యమును దేవుడు బయలుపరచెను.

(5) *క్రీస్తు శరీరము యొక్క మర్మము.*

> తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చియు చెప్పుచున్నాను (ఎఫెసీయులకు 5:29–32).

మనము జీవిస్తున్న కొలది, మనము నేర్చుకొన్నది మన సమాజమునకు దేవుని గొప్ప రహస్యములను అందించాలి, మనము క్రీస్తు శరీరమైయున్నామను మర్మమును మరియు ఈ లోకములో మనము కలిసి ఆయన సంకల్పమును నెరవేర్చుటకు పని చేయాలి.

క్రిస్ బుల్లర్డ్

---

సూచనలు

[1]John Banister, "Messages of the Books of the New Testament," in *Fort Worth Christian College Lectures* (1962): 152. [2]రోమా నుండి ఫిలేమోన్ వరకు వందనములను పోల్చుడి అ పత్రికలో పౌలు తనను గూర్చి అప్పుడప్పుడు ప్రస్తవించాడు: 2 కొరిథీయులకు 10:1; గలతీయులకు 5:2; కొలొస్సయులకు 1:23; 1 థెస్సలొనీకయులకు 2:18; ఫిలేమోను 9 చూడుము. మరియు పౌలు పేరు పత్రిక చివరలో వచ్చు వాటిని పోల్చి చూడుము:

1 కొరింథీయులకు 16:21; కొలొస్సయులకు 4:18; 2 థెస్సలొనీకయులకు 3:17; ఫిలేమోను 19. [3]Donald Guthrie, *New Testament Introduction* (N.p.: Tyndale Press, 1970; reprint, Downers Grove, Ill.: Inter-Varsity Press, 1974), 479–80. [4]Henry Clarence Thiessen, *Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1943), 240. [5]Charles Smith Lewis, "Epistle to the Ephesians," in *The International Standard Bible Encyclopedia,* ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 2:959. [6]Ibid., 956. [7]Guthrie, 480; Harold W. Hoehner, *Ephesians*: *An Exegetical Commentary* (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 2–6; and Peter T. O'Brien, *The Letter to the Ephesians*, The Pillar New Testament Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1999), 4. [8]ఇతర వివరముల కొరకు ఏ పండితులు పౌలు యొక్క గ్రంథ కర్తృత్వమునకు అనుకూలము లేదా వ్యతిరేకము అని 1519 నుండి 2001 వరకు గల Hoehners యొక్క చార్ట్ చూడుము (Hoehner's 9-18). [9]Thiessen, 240–41. [10]1 కొరింథీయులకు 16:21 కొలొస్సయులకు 4:18లలో తన "స్వహస్తముతో" వందన వచనములను వ్రాసెనని పౌలు చెప్పుకొన్నాడు, ఈ పత్రికలోని మిగిలిన భాగమును చెప్పి వ్రాయించాడు.

[11]Pseudepigraphics, అనగా "అబద్ధపు వ్రాతలు," ఇవి ప్రఖ్యాతిగాంచిన లేదా ఊహించిన వారి పేర్లను వాడి వ్రాసే పత్రికలు. [12]చెర పత్రికలు వ్రాయబడిన చెర కాలము వేరైనవి కూడా ప్రతిపాదింపబడినవి. ఇంకో రెండు చెర కాలములు పౌలు ఎఫెసులో ఉన్నప్పుడు (క్రీ.శ. 55; అపొస్తలుల కార్యములు 20:17, 31) లేదా కైసరయలో (క్రీ.శ. 58; అపొస్తలుల కార్యములు 24:27) ఉన్నప్పుడు ఉండవచ్చు. రోములో చెరలో వేయబడిన దానిని సమర్థిస్తూ వ్రాసిన Peter T. O'Brien, *Colossians, Philemon,* Word Biblical Commentary, vol. 44 (Waco, Tex.: Word Books, 1982), xlix–liv; and Owen D. Olbricht and Bruce McLarty, *Colossians and Philemon,* Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2005), 8–9, 494. [13]Guthrie, 472–78. [14]ఎక్కువ మంది వ్యాఖ్యాన కర్తలు ఫిలేమోన్ కొలొస్సయులో నివసించాడని నమ్ముదురు, కాని లవొదికయ అతని సొంత ఊరని ఇంకొక వాదన వినిపించుదురు. ఒకవేళ అది నిజమైతే ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక పౌలు కొలొస్సయులకు 4:16లో ప్రస్తావించిన విధంగా అది లవొదికయకు వ్రాసిన పత్రికయై ఉండవచ్చు. (Thiessen, 236–37.) [15]Ibid., 235. [16]Ibid., 233. [17]William Barclay, *Letters to the Seven Churches* (Nashville, Abingdon Press, 1957), 15. [18]ఎఫెసులోనున్న అర్తెమేసు మతమును గూర్చి ఇంకా తెలుసుకోవాలని అనుకొంటే, Richard Oster, "The Ephesian Artemis as an Opponent of Early Christianity," *Jahrbuch für Antike und Christentum* 19 (1976): 24–44; మరియు ఆ ప్రతిమకున్న ప్రాధాన్యత కొరకు Oster, 28 చూడుము. [19]Frank J. Goodwin, *A Harmony of the Life of St. Paul* (Grand Rapids, Mich.: Baker Book House, 1951; reprint, Ann Arbor, Mich.: Cushing-Malloy, 1973), 35, 87. [20]Guthrie, 65–66.

[21]Thiessen, 242. [22]Guthrie, 509. [23]Andrew T. Lincoln, *Ephesians,* Word Biblical Commentary, vol. 42 (Dallas: Word Books, 1990), 1. [24]Thiessen, 243–44. [25]Guthrie, 510–12. [26]Thiessen, 244; Guthrie, 480. [27]Ethelbert W. Bullinger, *A Critical Lexicon and Concordance to the English and Greek New Testament* (London: Samuel Bagster and Sons, n.d.; reprint, Grand Rapids, Mich.: Zondervan Publishing House, Regency Reference Library, 1975), 365; చూడు Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 388.